దారి దోపిడీ ముఠా అరెస్టు

కార్వాన్, ఆగస్టు 11: దారి దోపిడీకి పాల్పడుతున్న ఓ ముఠాను గుడిమల్కాపూర్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. కుల్సుంపుర ఏసీపీ మునావర్ అలీ, గుడిమల్కాపూర్ ఇన్‌స్పెక్టర్ భైరి రాజు వివరాలు వెల్లడించారు. పవన్(21), దాస్ వంశీ కృష్ణ(21), స్టీవెన్ (21)తోపాటు బాలుడు (17) .. వీరంతా చిన్ననాటి స్నేహితులు. వీరంతా గంజాయికి అలవాటుపడి, డబ్బుల కోసం నేరాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే గతనెల జూలై 28న పవన్, దాస్ కలిసి రేతిబౌలి పిల్లర్ నంబర్- 35 సమీపంలో ఓ ఆటోను ఆపి.. ట్రైన్ టైం అయ్యిందని చెప్పి వెంటనే సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వెళ్లాలని కోరారు. ఆటో డ్రైవర్ అంగీకరించి.. ఇద్దరిని కూర్చోబెట్టుకొని బయలుదేరాడు. సికింద్రాబాద్‌కు వెళ్లే క్రమంలో రాణిగంజ్ వరకు చేరుకోగానే ఆటోను ఆపారు. అదే సమయంలో వీరి ఆటో వెనుక ఒక ఇన్నోవా కారు వచ్చి ఆగింది. వెంటనే అందులో నుంచి స్టీవెన్‌తో పాటు బాలుడు దిగాడు. మొత్తం నలుగురు కలిసి ఆటో డ్రైవర్‌ను తమ కారులోకి బలవంతంగా ఎక్కించుకొని తిరుమలగిరి వైపు వెళ్లారు. ఓ ఖాళీ స్థలంలోకి తీసుకెళ్లి అతడి నుంచి రూ.7,800 నగదు, చేతికి ఉన్న రెండు వెండి ఉంగరాలు, మెడలోని వెండి చైన్‌తో పాటు ఆటోడ్రైవర్ ఫోన్‌లోని గూగుల్ పే నుంచి మరో వెయ్యి రూపాయలు తీసుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులు నలుగురిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో సబ్ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బాషాతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

చేపలు పట్టేందుకు వెళ్లి మృతి

దశరథ్ (ఫైల్)

శేరిలింగంపల్లి, ఆగస్టు 11: చేపలు పట్టేందుకు చెరువులోకి దిగిన ఓ కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.. కర్ణాటకకు చెందిన తిప్పమ్మ, దశరథ్ దంపతులు. బతుకుదెరువు కోసం నగరానికి వలసొచ్చి గోపన్‌పల్లి ఎన్టీఆర్‌నగర్‌లో ఉంటున్నారు. భార్యాభర్తలిద్దరూ కూలీలు. ఆదివారం దశరథ్ ఇంటి దగ్గర ఉండగా.. తిప్పమ్మ కూలీ పనులకు వెళ్లింది. ఇంటి వద్ద ఖాళీగా ఉన్న దశరథ్ (35) ఎన్టీఆర్ నగర్ కాలనీకి సమీపంలో ఉన్న తాజ్‌నగర్ చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. నీటిలోకి దిగిన అతడి కాళ్లకు వల తట్టుకున్నది. పెద్దగా కేకలు వేస్తూ అతడు చెరువులో మునిగి పోయాడు. కేకలు విన్న స్థానికులు చెరువులోకి దిగి దశరథ్‌ను బయటకు తీశారు. అప్పటికే అతడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. తిప్పమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తు.. నిర్లక్ష్యపు డ్రైవింగ్

- పాదచారుడిని ఢీ కొట్టిన కారు
- మద్యం మత్తులో డ్రైవింగ్.. దూసుకొచ్చిన వాహనం
- నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి
- కారులో ఆరుగురు ఉన్నట్లు సమాచారం
- పోలీసుల అదుపులో వాహనం నడిపిన యువకుడు
- జీడిమెట్ల పీఎస్ పరిధిలో ఘటన

గాజులరామారం దేవేందర్‌నగర్ మూలమలుపు వద్ద పాదచారుడిని ఢీకొట్టిన కారు

కుత్బుల్లాపూర్, ఆగస్టు11: అతిగా మద్యం సేవించి.. రాత్రంతా నగరాన్ని చుట్టేందుకు కారులో వెళ్లిన పోకిరీల నిర్లక్ష్యం.. రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న ఓ అమాయకుడి ప్రాణం తీసింది. ఈ ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన కూన మనీశ్‌గౌడ్ (20) శనివారం రాత్రి తన స్నేహితులు మరో ఐదుగురితో కలిసి మద్యం తాగారు. మద్యం మత్తులోనే రాత్రంతా నగరాన్ని చుట్టేందుకు కారులో వెళ్లారు. కారును మనీశ్‌గౌడ్ డ్రైవింగ్ చేస్తుండగా.. మిగతా స్నేహితులు కారులో ఉన్నారు. ఉదయం సమయంలో నిజాంపేట నుంచి దేవేందర్‌నగర్ మీదుగా కుత్బుల్లాపూర్ వైపు వచ్చేందుకు వాహనాన్ని మలుపుతిప్పారు. కారు వేగంతో దూసుకెళ్తోంది. దేవేందర్‌నగర్ మూలమలుపు వద్ద నడుచుకుంటూ వెళ్తున్న బాషాగోపి (38)ని ఢీకొట్టడంతో 10 మీటర్ల దూరంలో పడిపోయి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. అక్కడే ఉన్న విద్యుత్ స్తంభాన్ని సైతం కారు ఢీకొట్టడటంతో పూర్తిగా విరిగిపోయి.. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. కారులో ఉన్న మిగతా ఐదుగురు తేరుకొని బయటకు వచ్చి.. అక్కడి నుంచి జారుకున్నారు. డ్రైవింగ్ సీటులో ఉన్న మనీశ్‌ను స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతికి కారకుడైన మనీశ్‌కు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేయగా.. మద్యం సేవించినట్లు తేలింది. మృతుడి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. ఆ వీడియో ఆదివారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఒంటరైన తల్లి..

బాషాగోపి తండ్రి నర్సింగరావు మృతి చెందగా, తల్లి కమలమ్మతో కలిసి ఉంటున్నాడు. ప్రైవేట్ సంస్థలో సెక్యూరిటీగార్డుగా పని చేసుకుంటూ.. వృద్ధురాలైన తల్లిని పోషించుకుంటున్నాడు. ఆమె కోసం ఆదివారం ఉదయం టిఫిన్ తెచ్చేందుకు బయటకు వెళ్లిన గోపి.. దేవేందర్‌నగర్ మూలమలుపు వద్ద నుంచి తన ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా, ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఉన్న ఒక్క కొడుకు కూడా రోడ్డు ప్రమాదంలో మరణించడంతో కమలమ్మ ఒంటరిగా మిగిలిపోయింది.

పైకప్పు లేని నాలా

ఇందిరా పార్కు నుంచి అశోక్‌నగర్‌కు వెళ్లే దారిలో పైకప్పు లేకుండా ఉన్న నాలా

నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలను మీడియాకు చూపిస్తున్న పోలీసులు

ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్టు

14 వాహనాలు స్వాధీనం

అల్లాపూర్, ఆగస్టు11: జల్సాలకు అలవాటు పడి.. ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తున్న ఓ ముఠాను అల్లాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం.. నానక్‌రాంగూడకు చెందిన చప్పిడి గణేశ్ (21), బాచుపల్లికి చెందిన పవన్‌కుమార్, గుబ్బల శ్రీరామ్ (20)తో పాటు మరో యువకుడు బాల్యమిత్రులు. ఈ ముఠా రాత్రి సమయాల్లో చందానగర్, కేపీహెచ్‌బీ కాలనీ, మధురానగర్, ఫిలింనగర్, బాచుపల్లి, అల్లాపూర్, బోరబండ ప్రాంతాల్లో సంచరిస్తూ ఇండ్ల ముందు పార్కు చేసి ఉన్న ఖరీదైన ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్నారు. దొంగిలించిన వాహనాలను విక్రయించగా వచ్చిన డబ్బుతో జల్సాగా తిరుగుతూ ఈజీ మనీకి అలవాటు పడ్డారు. ఇటీవల ఇదే తరహాలో అల్లాపూర్‌లో యమహా బైక్‌ను దొంగిలించారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. రెండు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు యువకులను గమనించిన పోలీసులు.. వారిని ఆపి తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు చూపించలేదు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా.. నగరంలోని అనేక పోలీసు స్టేషన్ల పరిధిల్లో బైకులు చోరీ చేసినట్టు ఒప్పుకున్నారు. వారి నుంచి 14 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు.

ఎయిర్‌పోర్టుకు వెళ్లొచ్చేసరికి ఇల్లు దోచేశారు..

కొండాపూర్, ఆగస్టు 11: కూతురిని ఎయిర్‌పోర్ట్‌కు తీసుకెళ్లి దింపి.. తిరిగి ఇంటికి వచ్చి చూడగా.. తాళం పగులగొట్టిన దుండగులు ఇంట్లోని నగలు, నగదు దోచుకుపోయారు. ఈ ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. చందానగర్ గౌతమీనగర్‌లో నివాసముండే బీహెచ్ఈఎల్ రిటైర్డ్ ఉద్యోగి వెంకటేశ్వర రావు శనివారం తన కూతురును శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దింపి వచ్చేందుకు కుటుంబసభ్యులతో కలిసి వెళ్లాడు. ఎయిర్‌పోర్టు నుంచి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా.. దుండగులు 10 తులాల బంగారు నగలు, కిలో వెండి, రెండు లక్షల ఇరవై ఐదు వేల నగదుతో పాటు ఇంటి ముందున్న స్కూటీని తీసుకొని పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందానగర్ పోలీసులు తెలిపారు.

రాజీకని పిలిచి దాడి

బండ్లగూడ, ఆగస్టు 11: భార్యాభర్తల మధ్య రాజీ విషయమై మాట్లాడుకుందాం.. అని పిలిచి వారిపై దాడి చేసిన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కిషన్‌బాగ్‌కు చెందిన ఎండీ అల్తాఫ్, అతడి భార్య మధ్య వచ్చిన విబేధాల కారణంగా కొంత కాలంగా దూరంగా ఉంటున్నారు. అల్తాఫ్ సోదరి చింతల్ మెట్‌లో ఉంటున్నది. అల్తాఫ్ అత్తగారి ఇల్లు కూడా అక్కడే ఉంది. అయితే, శనివారం భార్యాభర్తల మధ్య రాజీ పేరుతో పిలిచారు. దీంతో ఇరువురు కలిసి మాట్లాడుకుంటుండగా ఒక్కసారిగా మహిళలు పెద్ద అరుపులతో బయటకు వచ్చి కేకలు వేశారు. దీంతో అక్కడే ఉన్న యూసఫ్ పహల్వాన్ ఇంట్లోకి వెళ్లి.. వారిపై దాడి చేశాడు. ఈ దాడిలో నలుగురు మహిళలతో పాటు ఇద్దరికి గాయాలైనట్లు తెలిపారు. ఎండీ అల్తాఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

సెల్‌ఫోన్ దొంగలు సహా రిసీవర్ అరెస్ట్

సిటీబ్యూరో, ఆగస్టు 11 (నమస్తే తెలంగాణ): సెల్‌ఫోన్లను దొంగిలిస్తున్న ఇద్దరు నేరస్తులు సహా వాటిని కొనుగోలు చేస్తున్న రిసీవర్‌ను కూడా సీసీఎస్ స్పెషల్ జోనల్ క్రైమ్ టీమ్ అరెస్ట్ చేసింది. నిందితుల వద్ద నుంచి 25 ఫోన్లు రికవరీ చేసింది. మల్లేపల్లికి చెందిన ఉప్పుడి దయ, మహ్మద్ జహంగీర్ స్నేహితులు. మహ్మద్ జహంగీర్‌పై గతంలోనూ కేసులు ఉన్నాయి. ఇద్దరు కలిసి సెల్‌ఫోన్లను అపహరిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సీసీఎస్ స్పెషల్ క్రైమ్ టీమ్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి టీమ్ ఈ ఇద్దరిని అరెస్టు చేసింది. దొంగిలించిన సెల్‌ఫోన్లను అపహరిస్తున్న కాచిగూడకు చెందిన వినోద్‌కుమార్ తివారీని కూడా అరెస్ట్ చేసినట్లు సీసీఎస్ డీసీపీ శ్వేత తెలిపారు.

యువతికి ఆశ్రయం కల్పించాడని..

యువకుడిపై దాడి

బెదిరింపులకు పాల్పడిన ఇద్దరి అరెస్టు

వెంగళరావునగర్,ఆగస్టు 11: బ్యాచిలర్స్ గదిలో యువతికి ఆశ్రయం కల్పించిన యువకుడిపై ఇద్దరు వ్యక్తులు బెదిరించి దాడికి పాల్పడటంతో పాటు సెల్‌ఫోన్ లాక్కొని పోయిన ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పెద్దపల్లి జిల్లాకు చెందిన జె.రోహిత్ (20) నెల రోజుల కిందట ఉద్యోగం కోసం నగరానికి వచ్చి.. ఎస్ఆర్ నగర్‌లోని బీకే గూడలో ఉంటున్న స్నేహితులైన అక్షయ్, మునితేజ, అరుణ్ కుమార్‌తో కలిసి అద్దె గదిలో ఉంటున్నాడు. రామగుండానికి చెందిన 22 ఏండ్ల యువతి ఉద్యోగం చేస్తూ.. ఎస్ఆర్‌నగర్‌లోని ఓ లేడీస్ హాస్టల్‌లో ఉంటున్నది. ఆరోగ్యం బాగాలేదని కొన్ని రోజుల నుంచి రోహిత్ ఉంటున్న గదిలో ఉంటుంది. స్థానికంగా టీ స్టాల్ నడిపే సమీరుద్దీన్, అతడి స్నేహితుడైన షేక్ అలీ కలిసి ఈ నెల 9వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో రోహిత్ ఉంటున్న గదికి వచ్చారు. బ్యాచిలర్స్ ఉంటున్న గదిలో యువతిని ఎలా పెట్టుకుంటారని బెదిరించి కొట్టడంతో పాటు రోహిత్, అతడి స్నేహితుడికి చెందిన సెల్‌ఫోన్ తీసుకుని వెళ్లిపోయారు. మరుసటి రోజు ఉదయం తిరిగి రూమ్‌కు వచ్చిన ఇద్దరు వ్యక్తులు.. మరోసారి రోహిత్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ ప్రాంతం వదిలిపెట్టి వెళ్లి పోవాలని బెదిరించారు. దీంతో రోహిత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితులు సమీరుద్దీన్, షేక్‌అలీని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. 9603232008. NT-331717

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

TOURS & TRAVELS



★మహదేవ టూర్స్: 20/07 - చార్‌ధామ్ 14 క్షేత్రాలు రూ. 30 వేలు; 02/09 - కార్తికంలో కాశీ 14 క్షేత్రాలు స్లీపర్ బస్ యాత్ర రూ. 25 వేలు; 25/09 - రామేశ్వరం 22 క్షేత్రాలు రూ. 18,500/-. Ph: 9908844377. NT-332607

OLD AGE HOME



★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE

★క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★75 ఎకరాల గ్రేటర్ కమ్యూనిటీ బిగ్ వెంచర్ నియర్ ఆలేరు యాదాద్రి, రిసార్ట్స్, కాటేజెస్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, ఎమినిటీస్ ఫ్రీ. Per Sq.yd. 5,000/-మాత్రమే. సంప్ర: 6304274859. NT-339543

★కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

★శ్రావణ మాసంలో కొమురవెల్లి చేర్యాలకు దగ్గరలో & గంధమలలో తక్కువ ధరలో గుంట భూమి రిజిస్ట్రేషన్ చేసుకోండి, తులం బంగారపు ఆభరణం బహుమతిగా తీసుకోండి. సంప్ర: 8919302962 / 7702925337. NT-339544

PLOT FOR SALE

★కలీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

★వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★కొమరవెల్లి టెంపుల్, ఆలేరు దగ్గర కేవలం 9999/- రూ. EMI తో ప్రతి నెల 10 ప్లాట్లు 10 కస్టమర్స్‌కి బహుమతిగా ఇవ్వబడును. స్విమ్మింగ్‌పూల్, చిల్డ్రన్స్ పార్క్ ఫ్రీ రిసార్ట్. ఫోన్: 9128245456. NT-325789

REAL ESTATE

★శ్రీనివాస కన్‌స్ట్రక్షన్: నాణ్యమైన మెటీరియల్, అతి తక్కువ ధరలో (1,699- Sq.ft. నుండి ప్రారంభం)తో మీ ఇల్లు కట్టి ఇవ్వబడును. 9346520118. NT-331710

CHANGE OF NAME

★I, Koukutla Vrushank Reddy S/o Kolan Janardhan Reddy, R/o 502, Siri Residency, Street 2, Tarnaka, Secunderabad, 500017, have changed my name to KolanVrushank Reddy for all future purposes. NT-19275

★I, JOSHI RAGHAVESWARI, D/o. JOSHI PADMANABHA CHARY, H.NO-5-103 PLOT 42, RAJYA LAXMI NAGAR-2, GURRAM GUDA, BALAPUR, RANGA REDDY-501510 HAD TAKEN BAPTISM AND THEREFORE CHANGED MY GIVEN NAME FROM RAGHAVESWARI TO SALOMI. THEREFORE I WOULD BE KNOWN AS JOSHI SALOMI FROM HERE ON NT-JELLA

★I, GOGULAMUDI CHINA VENKATA NARAYANA RAO (G C V NARAYANA RAO), S/o. GOGULAMUDI ANJANEYULU, H.No-5-103 PLOT 42, RAJYA LAXMI NAGAR-2, GURRAM GUDA, BALAPUR, RANGA REDDY-501510 HAD TAKEN BAPTISM AND CHANGED MY GIVEN NAME FROM CHINA VENKATA NARAYANA RAO TO AUGUSTINE. THEREFORE I WOULD BE KNOWN AS GOGULAMUDI AUGUSTINE FROM HERE ON NT-JELLA

LOST

★I, CHAKALI VENKATESHAM S/o. CHAKALI MALLESHAM, R/o. H.No. 9-1-34/23, Opp: Sharma Xerox, Bapu Nagar, Langer House, Hyd-008, TS, I lost NCC 'B' original Certificate has been lost by me while traveling from Nanal Nagar to Langer House, if found pls contact: 9603395455 NT-332619

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సుందరం హోమ్

నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600 002.
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.
శాఖ కార్యాలయం: డోర్ నెం. 1-118/31, ప్లాట్ నెం.31, 2వ అంతస్తు, రోహిణి లేఅవుట్, (సైబర్ టవర్ ఎదురుగా), మాధాపూర్, హైదరాబాద్-500 081, ఫోన్: 040-23119847.

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని అనుబంధం-IV మరియు రూల్ 8(1)తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద జారీ చేయబడినది

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **రుణగ్రహీత: శ్రీ సునీల్ పేపకాయల, సహరుణగ్రహీత: శ్రీమతి బోని మేరి గ్రేస్ ఎవన్‌గిలిన్**లకు సెక్షన్ 13(2) క్రింద **18.05.2024** తేదీగల **డిమాండ్ నోటీసు**ను జారీచేసి, 07.06.2024న సదరు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా 18.05.2024 నాటికి **లోన్ అకౌంట్ నెంబర్: HTC20220184** క్రింద చెల్లించాల్సిన మరియు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ.48,34,023/- (నలభై ఎనిమిది లక్షల ముప్ఫై నాలుగు వేల ఇరవై మూడు రూపాయలు మాత్రమే)** + వాస్తవ చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ + వ్యయాలు మరియు ఖర్చులను మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీత(లు) పైన తెలిపిన ప్రకారం మొత్తాన్ని తిరిగి చెల్లించులలో విఫలం కావడం చేత, SARFAESI చట్టంలోని రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి అధీకృత అధికారి దిగువ వివరించబడిన ఆస్తిని **08-08-2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతకు తెలియజేయడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **08-08-2024** నాటికి **రూ. 49,60,489/- (నలభై తొమ్మిది లక్షల అరవై వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** వాస్తవ చెల్లింపుతేది వరకు, తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** చార్జ్‌కు లోబడి పూంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ఆస్తి షెడ్యూల్: మంచిరేవుల గ్రామం, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల గ్రీన్ ల్యాండ్స్ టౌన్‌షిప్, సర్వే నెం.257, 258లో 418 చ.మీటర్లకు సమానమైన 500 చ.గజాలు విస్తీర్ణపు భూమి, నెం.8-26 కలిగిన ప్లాట్ యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.S-34, **దక్షిణం:** 40 అడుగుల రోడ్, **తూర్పు:** ప్లాట్ నెం.S-27, **పడమర:** ప్లాట్ నెం.S-25. **ప్లాట్ షెడ్యూల్:** మంచిరేవుల గ్రామం, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల గ్రీన్ ల్యాండ్స్ టౌన్‌షిప్, సర్వే నెం.257, 258లో (418 చ.మీటర్లకు సమానమైన 500 చ.గజాలు విస్తీర్ణపు భూమిలో) ప్లాట్ నెం.8-26పై 27.5 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా (కామన్ ఏరియా మరియు 80 చ.అ. కార్ పార్కింగ్‌తో సహా) 1150 చ.అ. ప్లింత్ ఏరియా గల, VISWA'S SIVA SAI ENCLAVE గా పేరొందిన బిల్డింగ్ కాంప్లెక్స్, మొదటి అంతస్తులో నెం.101 కలిగిన సగం పూర్తయిన ప్లాట్ యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** ఖాళీ, **పడమర:** ఖాళీ. ఇది SRO గండిపేట్, టైటిల్ డీడ్ నెం. 15353/2021లో మరింత పూర్తిగా మరియు ప్రత్యేకంగా వివరించబడినది.

తేది: 08-08-2024

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించులలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **22 ఆగస్టు 2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం.** మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

|